క్లుప్తంగా

రైతులకు పట్టాదారు పుస్తకాల పంపిణీ


రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు అన్నారు. గంటవానిపాలెం గ్రామంలో బుధవారం ఆయన రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీ–సర్వే, అలాగే జగనన్న భూహక్కు–భూ రక్ష వంటి కార్యక్రమాలు రైతులకోసం అమలు చేస్తున్నామన్నారు.

టి.సిరసపల్లిలో నేడు దుర్గాలమ్మ తల్లి పండగ

మునగపాక : టి.సిరసపల్లిలో గురువారం దుర్గాలమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అదే రోజు రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశామని, భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

పలు గ్రామాల్లో ఈకేవైసీ నమోదు


ఈకేవైసీ నమోదు చేస్తున్న అధికారులు


రాంబిల్లి: మండలంలో బుధవారం పలు గ్రామాల్లో పంటల వివరాలకు సంబంధించి రైతుల ఈకేవైసీ ప్రక్రియను నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు, వీఏఏలు , వీహెచ్ఏలు, ఎంపీఈవోలు, వలంటీర్ల సహకారంతో ఈ ఈకేవైసీ ప్రక్రియను నిర్వహించారు. కొత్తగా రైతు భరోసా పథకానికి అర్హులు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో సుమంత సూచించారు.

విశ్వహిందూ పరిషత్ రథయాత్ర


సుంకపూరులోని రామాలయం వద్ద రథయాత్ర

కోటవురట్ల : జై శ్రీరామ్, జైహనుమాన్ నినాదం మార్మోగింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండలంలో రథయాత్ర బుధవారం నిర్వహించారు. ఏటికొప్పాక, దార్లపూడి మీదుగా కోటవురట్లలో రథయాత్రను నిర్వహించారు. కాషాయ జెండాలు చేతబట్టి బైకులపై ర్యాలీ చేశారు. పల్లెల్లోని ఆలయాలను సందర్శిస్తూ రథయాత్రను కొనసాగించారు. ఇక్కడి నుంచి నర్సీపట్నం మండలానికి రథయాత్ర వెళ్లింది.

చినపూడి గ్రామాన్ని తరలించాలని వినతి


ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న చినపూడి గ్రామస్తులు

అచ్యుతాపురం(అనకాపల్లి): పరిశ్రమల మధ్య నివాస యోగ్యంగా లేని చినపూడి గ్రామాన్ని తరలించాలంటూ అచ్యుతాపురం ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. సీపీఎం మండల కన్వీనర్ ఆర్.రాము మాట్లాడుతూ చినపూడి గ్రామాన్ని తరలించి, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజలు నీటి, వాయు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం జెడ్ఎం త్రినాథరావుకు వినతి పత్రం సమర్పించారు. ఆందోళనలో కూండ్రపు సోమునాయుడు, బుద్ధ రంగారావు, జయమ్మ, నూకరత్నం, అప్పలనర్స పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

అచ్యుతాపురం(అనకాపల్లి): ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని ఎం.జగన్నాథపురంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొన్న ఆయన ముందుగా స్టాల్స్ పరిశీలించారు. రోగులకు జగనన్న సురక్ష కిట్లు అందజేశారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కోఆప్షన్ మెంబర్ నర్మాల కుమార్, మండల పార్టీ నాయకులు కోన బుజ్జి, దేశంశెట్టి శంకర్‌రావు, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు పాల్గొన్నారు.

రుక్మిణీపురం గ్రామంలో...

యలమంచిలి : ప్రజారోగ్యమే పరమావధిగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. పోతిరెడ్డిపాలెం సచివాలయం పరిధి, రుక్మిణీపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య శిబిరంను బుధవారం డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మతో కలిసి పరిశీలించారు. సీఎం ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఒకేసారి అన్ని రకాల వ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన రీతిలో వైద్యం అందేలా చేశారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి మళ్లీ జగనన్నను సీఎం చేయాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, తహసీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు యర్రయ్యదొర, రూరల్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు త్రినాథ్ పాల్గొన్నారు.

గుంటవానిపాలెంలో...

మునగపాక : మండలంలోని గంటవానిపాలెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు సందర్శించి వైద్యసేవల పై వైద్యాధికారులు ఎస్తేర్‌రాణి, విమలగిరిలను అడిగి తెలుసుకున్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, సర్పంచ్ వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, ఎంపీడీవో మన్మథరావు, ఈవోఆర్డీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. సురక్ష శిబిరాన్ని ఉదయం వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించారు.


ఎం.జగన్నాథపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మాసాహెబుపేటలో 460 మందికి వైద్య పరీక్షలు

పాయకరావుపేట : మాసాహెబుపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 460 మందికి వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి హాజరైన వారికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు, మలేరియా, టైఫాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించారు. గుండెకు సంబంధించిన సమస్యలు వున్న వారికి స్కానింగ్, ఈసీజీ పరీక్షలు, అలాగే యూరిన్ పరీక్షలు చేశారు. స్త్రీలకు గైనిక్ పరీక్షలు, కంటి రోగులకు కంటి పరీక్షలు, అలాగే వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్సలు అందించారు. మందులు అందజేశారు.


రుక్మిణీపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

వివిధ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.కిషోర్‌కుమార్, డాక్టర్ పి.కావ్య, డాక్టర్ కనకలక్ష్మి, డాక్టర్ ఇషాక్ మహమ్మద్ వైద్యసేవలు అందించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు వైద్య శిబిరాన్ని సందర్శించారు. పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ ఐసరపు పార్వతీ తాతారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, పీఏసీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజేష్ ఖన్నా, ఎంపీడీవో ఎ.సాంబశివరావు, సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొంతం నరేష్, శ్రీరాంపురం, మంగవరం పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మాసాహెబుపేటలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తాతారావు

బోదిగల్లంలో జగనన్న వైద్యశిబిరం

నక్కపల్లి : పేదల చెంతకే వైద్య సేవలు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అంబేద్కర్, మండల వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణారెడ్డి కోరారు. బుధవారం పెద బోదిగల్లం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో హిమోగ్లోబిన్, షుగర్, బీపీ, మలేరియా, యూరిన్, డెంగ్యూ,రక్త పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు, ఆర్థో సమస్యలతో పాటు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 800 మంది రోగులు వచ్చి వైద్య సేవలు పొందారు. అంగన్‌వాడీ సిబ్బంది అందుబాటులో ఉన్న వనరులు, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ శిబిరాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు, పరిపాలనాధికారి సీతారామరాజు, సర్పంచ్‌లు ముస్సీసా, నాగ అప్పలరాజు, ఎంపీటీసీ గొర్ల గోవిందరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, మాజీ ఎంపీపీ బాబ్జి, సింహాచలం బోర్డు సభ్యురాలు శేషారత్నం సందర్శించారు.


కంటి రోగికి కళ్లద్దాలను అందిస్తున్న చిక్కాల రామారావు, నాయకులు


బోదిగల్లంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు


శిబిరానికి వచ్చిన రోగులు


గంటవానిపాలెంలో వైద్య సేవలు


గంటవానిపాలెంలో వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి, ప్రసాద్, డీఎంహెచ్‌వో


రుక్మిణీపురంలో వైద్య శిబిరం


వృద్ధురాలికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

బాల్య వివాహాలతో అనర్థాలు


బాల్య వివాహ రహిత భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు


రాంబిల్లిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ

కోటవురట్ల : ఎస్.రాయవరంలో గర్ల్ చైల్డ్ డవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం బాల్య వివాహ రహిత భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులతోపాటు ఎమ్మెల్యే బాబూరావు పాల్గొన్నారు.

రాంబిల్లి : బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని సీడ్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి హేమారెడ్డి అన్నారు. సీడ్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాంబిల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం వేణుగోపాల్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడకు ఘన నివాళులు


నక్కపల్లిలో గుడివాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


కోటవురట్లలో గుర్నాథరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న యువకులు

నక్కపల్లి : మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జయంతిని బుధవారం నక్కపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. గుడివాడ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రిగా, ఎంపీగా ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి రాజేష్, సింహాచలం బోర్డు సభ్యురాలు శేషారత్నం, పార్టీ నాయకులు సూరా కాసుల గోవిందు, బొల్లం బాబ్జి, కరణం ఈశ్వరరావు, రమణబాబు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండల కేంద్రంలో దివంగత మాజీ మంత్రి గుడివాడ గుర్నాథరావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శెట్టి బాబ్జీ ఆధ్వర్యంలో గుర్నాథరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ మంత్రి గుర్నాథరావు ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని శెట్టి బాబ్జీ అన్నారు.

నేడు దిబ్బపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

అచ్యుతాపురం(అనకాపల్లి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో భాగంగా అచ్యుతాపురం మండలంలోని దిబ్బపాలెం–2 సచివాలయం పరిధిలో ఈ నెల 12 వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఏపీఐఐసీ బిల్డింగ్(గురజాపాలెం)లో నిర్వహించే ఈ శిబిరంలో రోగులు టోకెన్లు తీసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.

గోకివాడలో...

రాంబిల్లి: మండలంలో గోకివాడ గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు సందర్శిస్తారని తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు.

రాజుపేటలో...

మునగపాక : మండలంలోని రాజుపేటలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరుగుతుందని ఎంపీడీవో మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

14 నుంచి ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ తరగతులు

మునగపాక : మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ నెల 14 నుంచి ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ ఫర్ మెరిట్ స్కాలర్‌షిప్) ఉచిత శిక్షణ తరగతులు జరుగుతాయని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ సారథ్యంలో జరిగే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సంస్థ ప్రతినిధి ఎం.సత్యనారాయణ మూర్తితో కలిసి బుధవారం ఆవిష్కరించారు. గత 14 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఉచితంగా శిక్షణ ఇవ్వడం సంతోషకరమన్నారు. విద్యార్థులు కూడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 8919360208 ఫోన్ నంబరును సంప్రదించాలని కోరారు.

సచివాలయాల సందర్శన


కొరుప్రోలు సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖాధికారి ప్రభాకర్

ఎస్.రాయవరం : మండలంలో జిల్లా కలెక్టర్‌తో జగనన్న చెబుదాం కార్యక్రమం తరువాత జిల్లా అధికారులు మండలంలో 24 గ్రామ సచివాలయ కేంద్రాలను సందర్శించారు. ఒక్కో అధికారి ఆయా సచివాలయాలకు వెళ్లి వాటి నిర్వహణ తీరును పరిశీలించారు. కొరుప్రోలు సచివాలయ కేంద్రాన్ని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ప్రభాకర్ సందర్శించారు. రికార్డులు పరిశీలించి, సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. నిత్యం కార్యాలయంలో చేస్తున్న పనుల పట్టీని పరిశీలించారు. పెనుగొల్లు మత్స్యశాఖ ఏడీ ప్రసాద్ సందర్శించారు. డీపీవో శిరీషారాణి చిన గుమ్ములూరు సచివాలయం సందర్శించారు.

వీధిలైట్లకు మరమ్మతులు

కోటవురట్ల : అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి చొరవతో సోలార్ వీధి లైట్లకు మోక్షం కలిగింది. ఇటీవల మండలంలోని కైలాసపట్నం, కోటవురట్ల, బోడపాలెం గ్రామాలలో ఎంపీ నిధులతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ వీధి దీపాలను అమర్చారు. ఇందులో కొన్ని లైట్లు మరమ్మతుకు గురయ్యాయి. సమస్యను ఎంపీ దృష్టికి వైఎస్సార్ సీపీ నాయకులు తీసుకెళ్లగా ఆమె స్పందించి పోయిన సోలార్ లైట్లను మార్చి కొత్తవి వేయాలని నెడ్‌క్యాప్ సిబ్బందిని ఆదేశించారు. దాంతో సిబ్బంది కొత్తవాటిని అమర్చారు. ఆయా గ్రామాల ప్రజలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.


కైలాసపట్నంలో సోలార్ స్ట్రీట్‌లైట్ మారుస్తున్న టెక్నీషియన్

రాష్ట్ర స్థాయి పోటీలకు కుసుమ


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కుసుమతో పీడీ అచ్యుతరావు

కోటవురట్ల: మట్టిలో మాణిక్యాలు మెరుస్తున్నాయి. క్రీడలు, అథ్లెటిక్స్‌లో సత్తాచాటి బడికి, ఊరికి కీర్తిని తీసుకొస్తున్నారు. పాములవాక జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కన్నూరు కుసుమ కణితి జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలో సత్తా చాటింది. అండర్ 17 విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయిలో పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఈ మేరకు హెచ్ఎం కె.వి.లక్ష్మీనారాయణ, పీడీ అచ్యుతరావు కుసుమను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయిలో మెరిసిన యలమంచిలి డిగ్రీ కళాశాల

విద్యాశాఖ మంత్రి బొత్స చేతుల మీదుగా ధ్రువపత్రం అందుకున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

యలమంచిలి(అనకాపల్లి రూరల్): ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇటీవల ఈ కళాశాలకు నేక్–ఏ గ్రేడ్ లభించింది. రాష్ట్ర స్థాయిలో సౌకర్యాలు, నాణ్యమైన బోధన, ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి అవార్డులను ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 163 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా వాటిలో నేక్–ఏ గ్రేడు సాధించిన 10 కళాశాలలను సర్టిఫికెట్ ఆఫ్ అప్రిషియేషన్‌కు ఉన్నత విద్యామండలి క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఎంపిక చేసింది. మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డిల నుంచి ధ్రువీకరణ పత్రం అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్ బుధవారం మీడియాకు తెలిపారు. ఇప్పటికే ఈ కళాశాలలో డిగ్రీతో పాటు పీజీ కోర్సులకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఏటేటా విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు.


విద్యాశాఖ మంత్రి బొత్స, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

రూ.1.47 కోట్లతో జేజేఎం పనులు

ఎస్.రాయవరం : మండల కేంద్రంలో జల్‌జీవన్ మిషన్ పనులు వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి ఉచిత కుళాయి ఇచ్చి నాణ్యమైన నీటిని సరఫరా చేయడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేశారని, పనులు పూర్తికాగానే గ్రామాల్లో గోదావరి జలాలు ప్రవహిస్తాయన్నారు. ఎస్.రాయవరం గ్రామానికి రూ.కోటి 47 లక్షలు కేటాయించి పనులు చేపట్టారన్నారు. త్వరలో ఈ పనులు పూర్తయి మంచినీరు సరఫరా అవుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి పాల్గొన్నారు.


పైపులైన్లు పనులు ప్రారంభిస్తున్న బొలిశెట్టి గోవిందరావు తదితరులు

యోగాతో మానసిక వికాసం

నక్కపల్లి : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని బోదిగల్లం పాఠశాల తెలుగు పండిట్ ఎస్.వి.ఎస్ ఆచార్యులు తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని, యోగాపై యువత ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. శారీరక, మానసిక సమతుల్యతకు యోగా దోహద పడుతుందన్నారు. ముఖ వర్చస్సుతోపాటు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయన్నారు. వివిధ యోగాసనాలను వేసి వాటి వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు.


బోదిగల్లం పాఠశాలలో విద్యార్థులకు యోగా నేర్పిస్తున్న ఆచార్యులు

భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి రాట మహోత్సవం

మునగపాక : మండలంలోని వాడ్రాపల్లి, మూలపేట తదితర గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఘనంగా రాట మహోత్సవం జరిపారు. సర్పంచ్‌లు కాండ్రేగుల నూకరాజు, భీశెట్టి గంగప్పలనాయుడు, గ్రామపెద్దలు మళ్ల వరహా నరసింగరావు, జోగారావు, సత్తిబాబు తదితరులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


వాడ్రాపల్లిలో దుర్గాదేవి రాటమహోత్సవం

ఘనంగా గౌరమ్మ ఉత్సవం

కశింకోట: మండలంలోని జమాదుల పాలెంలో బుధవారం రాత్రి గౌరమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోలాటాలు, తప్పెటగుళ్లు, పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో గౌరమ్మను గ్రామంలో ఊరేగించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఊరేగింపు అనంతరం జాతీయ రహదారి వద్ద చెరువులో గౌరమ్మను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరక జయరజని, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి కరక శేషు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కరక సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పలువురు ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ సత్కారం


ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం : గ్రామాల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు రావడం అభినందనీయమని ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు కర్రి ధర్మారావు అన్నారు. కొరుప్రోలు ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న సత్యనారాయణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సంగతి తెలిసిందే. సత్యనారాయణను బుధవారం నారాయణపట్నం పాఠశాలలో మండల ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. వివిధ వర్గాల్లో గుర్తింపు పొందిన పలువురు ఉపాధ్యాయులను కూడా ఈ వేదికపై సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై శ్రీనివాసరావు , మండల కార్యదర్శి సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.